స్థానికంగా బలపడేందుకు బీజేపీ వ్యూహం

విశాలాంధ్ర, కొత్తూరు రాబోయేపంచాయతీ రాజ్ స్థానిక ఎన్ని కల్లో పోటీ చేసేందుకు లోకల్ క్యేడర్‌ను బీజేపీ పార్టీ సిద్ధం చేస్తుందా? అంటే... అవుననే చెప్పాలి గ్రామ సర్పంచ్ పదవులు పార్టీ రహితంగా జరుగుతాయి కాబట్టి ఈ ఎన్నికల్లో కూటమీ పొత్తు అనే సమస్య తలెత్తదు , అవకాశం ఉన్న చోట మీరు సర్పంచ్‌లు గా పోటీలోకి దిగాలని జిల్లా బీజేపీ నాయకత్వం పార్టీ అంతర్గత సమావేశాల్లో క్యేడర్ కు చెప్పినట్లు గ్రామస్తాయి నాయకులు నుండి సమాచారం ఇప్పటి నుండే గ్రామాల్లో మనకంటూ పార్టీ పరంగా ఒక కదలిక రావాలి అది ఓటమి అయినా. గెలుపు అయినా బీజేపీ పార్టీ పోటీలో ఉందని గ్రామ స్థాయిలో ప్రజలు కు తెలియాలి అన్నది ముఖ్యం అని ఇక్కడ ఆ. పార్టీ కి చెందినఒక నేత చెప్పారు పంచాయతీ లకు తోడు ఆతరువాత పార్టీ పరం గా. జరిగే మండల పరిషత్ ఎన్ని కలు వస్తాయి అప్పుడు కూటమి పార్టీ ల నిర్ణయం మేరకు నడుచు కుందాం ఇపుడు మాత్రం పంచాయతీ ఎన్నికల్లో పోటీ కి సిద్ధం గా ఉండాలని గ్రామ స్థాయి పార్టీ. క్యేడర్ కు జిల్లా బీజేపీ నేతలు పార్టీ అంతర్గత సమావేశాల్లో చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం

కొత్తమ్మ తల్లి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర ,కోటబొమ్మాళి: దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ కొత్తమ్మ తల్లి ఆలయ నూతన ధర్మకర్తల మండలి కమిటీ సోమవారం ఆలయ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేసింది. రాష్ట్ర ధార్మిక పరిషత్ కమిషనర్ నుంచి అధికారికంగా ఉత్తర్వులు జారీ కావడంతో, ఆలయ కమిటీ ఛైర్మన్‌గా కె. గోవిందరావు, మరియు సభ్యులుగా ఎస్. గణపతి రావు, కె. అప్పలరాజు, ఎం. వెంకట్రావు, పి. ఇందువదన, పి. కౌసల్య, ఎ. యశోద, సిహెచ్. శోభారాణి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు, మరియు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్ర మానికి మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి ప్రసాద్ హాజరై, అందరి సమష్టి కృషితో ఆలయాన్ని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగాది శేషగిరిరావు, మాజీ రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు, దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ మండల ఉపాధ్యక్షులు కల్లి లక్ష్మణ్ రెడ్డి, కల్లి నాగయ్య రెడ్డి,ఆలయ ఈ.వో వి. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సీతానగరంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ శిబిరం విజయవంతం

విశాలాంధ్ర సంతబొమ్మాళి. సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణిలు డాక్టర్ పరిమళ, డాక్టర్ నందిని ఆయుర్వేద వైద్యశాల ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో, నౌపడ పంచాయితీ సీతనగర గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 130మంది మహిళలు, పురుషులకు బిపి, షుగర్, క్యాన్సర్, టిబి ఆరోగ్య పరీక్షలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు స్థాయి, వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత గురించి ఆరోగ్య విద్య అందించి వైద్య చికిత్సలు చేశారు. గర్భిణీలు, అధిక రక్తపోటు, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్, క్షయ స్క్రీనింగ్ జ్వర కేసులు, కంటి పరీక్షలు తో పాటు వివిధ వ్యాధి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణిలు డాక్టర్ పరిమళ, డాక్టర్ నందిని మాట్లాడుతూ, వైద్య పరీక్షలు చేయడం వలన వ్యాధి లక్షణాలను ముందు గానే గుర్తించడం వల్ల చికిత్స చేయడం సులభతరం అవుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రసూతి పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రసవ సమయంలో, ప్రసవానంతరం ఎలాంటి దుష్పరిణామాలు లేకుండా తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ఆమె తెలిపారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం మహిళల పాలిట ఆరోగ్య సంజీవిని లాంటిదని ఆమె అన్నారు.మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ శిబిరాలు అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తామనిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే 23వ తేదీన భావనపాడులో, 24వ తేదీన నౌపడ పరిధిలో ఈ శిబి రాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో స్వామి బాబు, వజ్రమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ (ఎస్‌విసిటి), పడాల ఛారిటబుల్ ట్రస్ట్ (పిసిటి) సహకారంతో అనాథ విద్యార్థులకు వారధి ప్రాజెక్ట్ సోమవారం దసరా పండుగ సంధర్భంగా రెండు జతల దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక చిత్రివీధిలోని చిన్మయ సుగుణం భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తల్లి, తండ్రి లేని విద్యార్థులు, లేదా ఇద్దరు లేని విద్యార్థులను పట్టణంలో ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 6,7,8వ తరగతిలో ఉన్న 55మంది విద్యార్థినీ, విద్యార్థులకు విద్య, ఆరోగ్యం, నాణ్యమైన ఆహారం, ఉన్నత విద్య అవకాశాల గురించి వారికి వారధి ప్రాజెక్ట్ ద్వారా సహాయ, సహకారం అందచేస్తుంది. ఈ సంధర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రిన్సిపాల్, ఎం.ఆర్.జ్యోతి ఫ్రెడరిక్ చేతుల మీదుగా అనాథ విద్యార్థులకు దుస్తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓలు, యు. శాంతారావు. పి.దాలినాయుడు, ప్రతినిధులు సదాశివుని కృష్ణ, టంకాల అర్జున్, వార్డ్ మెంబర్, బి.ఎల్.శర్మ, ఎస్‌విసిటి సభ్యులు, రమేష్, కరుణశ్రీ, లక్ష్మీనారాయణ, కాంతారావు, రామారావు, దివ్య, శ్రీదేవి, సాయికుమారి, శశికళ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఈసిసిఈ డే వేడుకలు

అవిశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక వంశిధార అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్త వాణిశ్రీ ఆధ్వర్యంలో చిన్నారులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలకు ఏం కావాలి, ఎలాంటి ఆటలు ఆడాలి వాటి గురించి తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవ డం, చేతులు శుభ్రం చేసుకోవడం, భోజనం ఎలా చేయాలి వాటి గురించి వివరించారు. పిల్లలు ఎదుగుదలకు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం అందించాలని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సహాయకురాలు విజయ, గర్భిణీలు, బాలింతలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని నీలా పురం పాఠశాల ఆవరణంలో స్వచ్ఛంద సంస్థ సారధ్యంలో మెడికవర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ స్వాతి, ఫార్మసీస్టు కోఆర్డి నేటర్ చిరంజీవి పాల్గొని గ్రామస్తులకు షుగర్, బిపి, ఈసీజీ మరియు వలు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించడం చాలా ఆనం దంగా ఉందన్నారు. గత వారం రోజులుగా వైద్య శిబిరం కోసం గ్రామస్తులకు అవగాహన కల్పించిన యువజన సంఘ సభ్యులు సారిపల్లి రవీంద్ర, సాయి, శ్రీను, బొడ్డు వంశీ, మనోజ్, పిట్ట మణి కృషిని గుర్తించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలం చిగురువలస గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సరుబుజ్జిలి పి.హెచ్.సి. డాక్టర్ సాహితీ ప్రియదర్శిని ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన పరీక్షలు జరిపించి, మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఎన్.సీ.డీ. స్క్రీనింగ్, కేన్సర్ స్క్రీనింగ్, గర్భిణీ సంరక్షణ, మాతా శిశు రక్షణ కార్డులు, టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్, ఆయుష్మాన్ భారత్, పిఎంజేయేవై వందన కార్డులు, వైద్య పరీక్షలు, ఆయుష్ సేవలు, మహిళా మరియు శిశు అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది డి. మోహనరావు, ఎమ్. ఎల్. హెచ్. పి. రుక్మిణి, అనూష ఏ.ఎన్.ఎమ్. ఈశ్వరమ్మ, పార్వతి, హెల్త్ అసిస్టెంట్లు సింహాచలం, భాస్కరరావు, సినియర్ వైద్యులు, టీడీపీ నాయకులు కోర్ను సూర్యనారాయణ,స్థానిక నాయకులు ఉమా మహేశ్వర్ రావు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రులు పూజలు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం బైపల్లి, అక్కు పల్లి, డోకులపాడు గ్రామాల్లో సోమవారం దుర్గాదేవి నవరాత్రుల పూజ కార్యక్రమాలు ప్రారంభమైనట్లు ఆ యా గ్రామ పూజ కమిటీలు తెలిపాయి. మొదటి రోజు బైపల్లిలో చీగటి కామే శ్వ రరావు, దంపతులు కోనేరు కామేశ్వరరావు దంప తులు, మైలపల్లి ధనరాజు దంపతులచే అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామపూజ కమిటీ సభ్య లు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

జలదుర్గా వంతెన ప్రారంభం

విశాలాంధ్ర-సోంపేట: పట్టణంలోని శ్రీవిజయ దుర్గా ఆలయం ఆవరణలో గల దుర్గా చెరువు లో ఏర్పాటు చేసిన జలదుర్గాదేవి వద్దకు కొత్తగా నిర్మించిన వంతెనను ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. దసరా నవరాత్రుల ప్రారంభోత్సవం రోజున వంతెన ప్రారంభాన్ని సంఘ సేవకులు దుద్ది శ్రీనివాసరావు చేతుల మీదుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు బల్ల బాబూరావు, రావాడ సతీష్, విజయదుర్గా ఆలయ అర్చకులు, అమ్మవారి మాల ధరించిన భక్తులు, మోటార్ యూనియన్ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని వేడుకగా నిర్వహించారు.

ఘనంగా శరన్నవరాత్రులు ప్రారంభం



విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలో దుర్గాదేవి శరన్నవరాత్రులు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామదేవతగా పిలువబడే నింబాషిణి అమ్మవారి ఆలయం, జలం త్ర పోలమాంబ ఆలయం, చీకటి సోమపోలమాం బ ఆలయం, విజయదుర్గా ఆలయాల్లో శరన్నవ రాత్రులు సందర్భంగా ప్రత్యేకపూజలతో ఉత్సవాల కు శ్రీకారం చుట్టారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్ అలంకరణలతో దేవాలయాలు దేదీప్యమా నంగా ముస్తాబు చేశారు. ప్రతి ఆలయం వద్ద నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారి వివిధ రూపాలను ప్రత్యేకంగా అలంకరించనున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో దేవాలయాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా అన్ని దేవాలయాల వద్ద తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట

విశాలాంధ్ర-సోంపేట: ప్రజారోగ్యానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మండలం బెంకిలి గ్రామంలో సోమవారం స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం క్రింద డాక్టర్ భాస్కర్ మహంతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరు వైద్యపరీక్షలు చేయించుకుని ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది కళావతి, జ్వలంతి, హేమంత్, దేవకి, కుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న దుర్గామాత

విశాలాంధ్ర-సోంపేట: పట్టణంలోని శ్రీనివాస మహల్ జంక్షన్‌లో స్థానికులు, ఇందిరమ్మ పేట యువకులు కలిసి నిర్వహిస్తోన్న శ్రీవిజయదుర్గా ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విశాలమైన మండపంలో ప్రతిష్టించిన దుర్గాదేవి కళాకృతులు భక్తులను ఎంతగానో ఆకట్టుకుం టున్నాయి. మిరమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల్లో అమ్మవారి విగ్రహం స్వర్ణ శోభితంగా విరాజిల్లుతూ అందరినీ అలరిస్తోంది. ఉదయం పెద్దసంఖ్యలో హాజరైన భక్తుల నడుమ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో అకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-టెక్కలి: గంజాయి నియంత్రణ చర్యలలో భాగంగా సోమవారం మండలంలోని పలు ప్రాంతాలలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో పోలీసులు అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు ఎస్ఐ కే రాము ఆధ్వర్యంలో ఈ సోదాలు చేశారు. అనుమానిత ప్రదేశాలలో, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, పాన్ షాపులు, మార్కెట్లలో దుకాణాలను నిశితంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అమ్మకాలు నేరమని, ఎవరైనా అలాంటి అమ్మకా లు జరిపిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నార్కోటిక్ డాగ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు సృజనాత్మకమైన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి : ఎంపీ కలిశెట్టి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: విద్యార్థులు సృజనాత్మకత ఆవిష్కరణలపై దృష్టిసారించాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్లో సోమవారం నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నూతనంగా ఆలోచించడం, సాంకే తిక అం శాలను ఆకళింపు చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించేలా వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరిం చడానికి వీలుంటుందన్నారు. అకడమిక్ డీన్ డాక్టర్ ఎం.శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ క్యాంపస్లోని విద్యార్థులు 80 బృందాల గా ఏర్పడి రూపొందించిన ప్రాజెక్ట ఎంపిక చేసిన 40 ప్రాజెక్టను జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ, ఏవో డాక్టర్ ముని రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు తదితరులు పాల్గొన్నారు.

బోధనా రుసుం చెల్లింపు జాప్యం ప్రైవేటు డిగ్రీ యాజమాన్యాల ఆందోళన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బోధన రుసుం చెల్లింపు జాప్యంపై జిల్లాలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యలు ఆందోళన చేపట్టాయి. ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు సోవ వారం ప్రైవేటు డిగ్రీ కళాశాలు బంద్ పాటించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సం దర్భంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాన జయరాం మాట్లాడుతూ బోధనా రుసుం వెంటనే చెల్లించి కళాశాలలు సజావుగా నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు 7 క్వార్టర్ను సం బంధించి బోధనా రుసుం చెల్లించలేదన్నారు. రాష్ట్ర విద్యాశాఖా వ ంత్రిని ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రైవేటు కళాశాలల సంఘం ప్రతినిధులు కలిసి ఈ అంశాన్ని చర్చించగా ఏప్రిల్లో విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ నెరవేరలేదన్నారు. బోధనా రుసుం చెల్లించేవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు కోట మురళి, దానేటి పద్మజ, బింగు చిట్టిబాబు, ఎం.మోహనరావు, టి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

థర్మల్ కేసుల నుంచి విముక్తి కల్పించండి

విశాలాంధ్ర-సోంపేట: దశాబ్దన్నర క్రితం సోంపేటలో చిత్తడి నేలల్లో ఏర్పాటు చేయ తలపెట్టిన థర్మల్ విద్యుత్ కర్మాగారానికి వ్యతిరేకంగా నిర్వహించిన థర్మల్ ఉద్యమం లో వందలాది మంది ఉద్యమకారులపై పెట్టిన కేసుల నుంచి ఇప్పటికైనా విముక్తి కల్పించాలని రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత వద్ద నాటి ఉద్యమనేత, పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై.కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమరావతిలోని సచివాలయంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌తో కలిసి హోంమంత్రితో కలిసారు. వందలాది మందిపై పెట్టిన థర్మల్ ఉద్యమ కేసుల వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కుటుంబాల్లో ఉన్నత విద్య, ఉద్యోగాలకు ఎంపికవుతున్న సభ్యులు, విదేశాలకు వెళ్లాల్సిన సభ్యులకు అనేక సమస్యలు ఎదురౌతున్నాయని వివరించారు. సమాజ హితం కోసం, ప్రజల శ్రేయస్సు కోసం పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ప్రజా ఉద్యమంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు అధికారులపై ఒత్తిడి చేసి ఉద్యమకారులపై బనాయించిన కేసులు వందలాది కుటుంబాలకు తీవ్ర సమస్యలు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. పరిశీలించి తప్పకుండా న్యాయం చేస్తామని హోంమంత్రి అనిత హామీ ఇచ్చారు.

ప్రభుత్వ పథకాలను పల్లెల్లో వివరించాలి : ఐటీడీఏ ఏపీఎం

విశాలాంధ్ర-మందస: ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంతంలో మహిళలకు ,నిరక్షరాస్యుల కు పల్లెపల్లెలో అర్థం అయినట్లు వివరించా ల్సిన బాధ్యతను గ్రామ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది కలసికట్టుగా వెళ్లి అవగాహన కల్పిం చాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. సోమవా రం మండల వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య కోశాధికారి శ్రీమతి విజయశ్రీ ఆధ్వ ర్యంలో జరిగిన సమీక్షా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు, రైతులకు అర్హత కలిగిన అన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రణాళికలు తయారు చేసి అమలు చేస్తున్నట్లు వివరిం చారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అవసరమైన పనిముట్లు సమకూర్చుకోవడానికి అవసరమైన రుణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలలో ఆసక్తి ఉన్న ఎంటర్ప్రైనర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణతో పాటు పరపతి సౌకర్యాన కూడా కల్పిస్తున్నట్లు వివరించారు. షేడ్ నెట్, కోరమేనా చేపల పెంపకం, సీ వీడు ,కోళ్ల పెంపకం,మునగ తోటల సాగు, తదితర అంశాలను ప్రత్యేకంగా గ్రామాల్లో వివరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అందరు వి.ఓ.ఏ.లు,క్లస్టర్ కోఆర్డినేటర్ లు ,లీగల్ కోఆర్డినేటర్ తరకమోహన్, అకౌంటెంట్లు కళ్యాణి,కృష్ణకుమారి, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థల ఆక్రమణ పై తహసిల్దార్‌కి వినతి

అక్రమాలు తొలగించి, రక్షణ గోడ నిర్మించండి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఉన్నటువంటి ఎంపీపీ పాఠశాల స్థలం ఆక్రమానికి గురవుతుందని బిజెపి నాయకులు సోమవారం తహసిల్దార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎంపీపీ పాఠశాలలో సుమారుగా 100 మంది వరకు విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాల స్థలం దౌర్జన్యంగా అక్రమణ చేసి స్టీల్ రాడ్లు, సిమెంట్ కట్టడాలు నిర్మిస్తున్నారని తెలిపారు. మిగిలిన స్థలాన్ని కూడా కొంతమంది వాహనదారులు వాహనాలు పెట్టి పార్కింగ్ గా మార్చుకొని ఉన్న స్థలాన్ని కూడా ఆక్రమణ చయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మించని కారణంగా ఇటీవల పాఠశాలకు సంబంధించిన వస్తువులు దొంగతనాలు జరుగుతున్నాయని, రాత్రి సమయాలలో ఆకతాయిలు మద్యం సేవించి కిటికీలు తలుపులు ధ్వంసం చేస్తూ అసంగిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అక్కడ ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది ఫిర్యాదు చేస్తామని చెబితే అక్కడ ఉన్న స్థానికులు దౌర్జన్యానికి దిగుతూ వారిపై భౌతిక దాడులకు దిగుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పడంతో తమకు తెలియజేస్తున్నామని తెలిపారు. వెంటనే పాఠశాల స్థలాన్ని పరిశీలించి ఆక్రమాలను తొలగించి విద్యార్థుల రక్షణ కోసం రక్షణ గోడ నిర్మించాలని కోరారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ జర్నీ పరమేశ్వరరావు, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు చిట్టిబారికి, మండల ప్రధాన కార్యదర్శి శాసన పూరి శీను ఉన్నారు.

ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి/బూర్జ: నియోజకవర్గం అభివృద్ధి చేయాలన్నా, నిరుద్యోగం నిర్మూలన చేయాలన్నా అది పారిశ్రామికి కరణ ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని, ప్రస్తుత పరిస్థితులలో భారీ పరిశ్రమలు రవాలంటే విద్యు త్ సౌకర్యం ప్రధాన సమస్యని, సూపర్ క్రిటికల్ థెర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణమే అవసరం అనే ఉద్దేశ్యంతో ఎస్.కే.టీ.పి.పి. నిర్మిస్తుంటే తప్పుడు ప్రచారం చేయటం తగదని, నిరుద్యోగంతో వలస పొతున్న యువతికి ఆధారాన్ని కల్పించేందుకు స్థానిక ఎమ్. ఎల్.ఏ. కూన రవికుమార్ తీసుకున్న సహసోపేత నిర్ణయానికి యావత్ నియోజక వర్గం హర్షం వ్యక్తం చేస్తుంటే. కేవలం రాజకీయ లబ్ధికోసం తప్పుడు రాజకీయాలు చేయటం చింతాడ రవికుమార్ కు తగదని ఆమదాలవలస ఏ.ఎం.సి. డైరెక్టర్ ప్రతినిధి యండ రామారావు అన్నారు. చింతాడ రవికుమార్ ఏదో థెర్మల్ ప్లాంట్ నిర్వహణ పై పి.హెచ్.డి. చేసినట్లు అవగాహన లేని మాటలు మాట్లాడుతూ ప్రజలను భయభ్రాం తులకు గురి చేస్తూ నీ స్థాయిని మరిచి రాష్ట్ర ముఖ్యమంత్రిని, స్థానిక శాసనసభ్యులు కూన రవికుమార్ గారిని వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని రామారావు తెలి పారు. డి.పి.ఆర్. జరుగుతుందని నీవే మాట్లాడు తున్నావ్. అసలు పవర్ ప్లాంట్ అనేది ఎక్కడ ఏర్పాటు చేస్తారో మీకు తెలుసా...? ప్రదే శమే నిర్ణయం జరగకపోతే నీవెందుకు గిరిజ నులను భయభ్రాంతులకు గురి చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇండస్ట్రియ ల్ డెవలప్మెంట్‌కు ఏ వ్యక్తి అయినా ప్రభుత్వ భూమిని లీజుకు అడిగే హక్కు ఉం టుంది. తోలుత మండల తెలుగు యువత అధ్యక్షులు దవల సింహాచలం మాట్లాడుతూ ఈ రోజు నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజక వర్గంలో ఉన్న నిరుద్యోగ యువత కోసం అహర్రాత్రులు కష్టపడి తనకు మించిన భారాన్ని తన తలపై పెట్టుకుని పనిచేస్తున్న నియోజకవర్గ శాసనసభ్యుల కోసం మీరు, మీ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తుంటే చూస్తూ... నిరుద్యోగ యువత కళ్ళ లోంచి రక్తం చిందుస్తుందని అన్నారు. నియోజక వర్గప్రజలు, మా నిరుద్యోగ యువ త ఉద్యోగాలు లేక వలసలు పోతుంటే మీ కుళ్ళు రాజకీయాలుకు ప్రశ్నించే వారు ఉండరనే మీ ఆలోచనా ద్వారాణి యువతకు స్పష్టంగా అర్థమైందని సింహాచలం అన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కమిటీ స భ్యులు కూన సంజీవ్, నియోజకవర్గం కమి టీ సభ్యులు కూటికుప్పల కోటేశ్వర రావు, సరుబుజ్జిలి గ్రామ కమిటీ అధ్యక్షులు కోమా నాపెల్లి రవికుమార్, టీడీపీ మండల ఎస్సి. సెల్. అధ్యక్షులు ఇల్లాకల ప్రభాకర్, సీపాన రామచంద్ర మూర్తి, బసవ ఉమా,సాయిస్థానిక యువత పాల్గొన్నారు.

రైతాంగానికి ఎరువులు ఇప్పించండి

విశాలాంధ్ర-సోంపేట: ప్రస్తుత ఖరీఫ్ వరి సాగు కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న రైతాంగానికి యూరియా, డీఏపీ వంటి ఎరువులు అవసరమైన మేరకు సరఫరా చేసి రైతులకు న్యాయం చేయా లని శ్రీకంచమ్మతల్లి రైతు ఉత్పత్తి సంస్థ తరపున జిల్లా కలెక్టర్‌కు సోమవారం రైతు ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఎరువులు లభించక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, అనేక గ్రామాల్లో రైతుల్లో ఆందోళన నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జి.కృష్ణారావు, తెప్పల రవి, శోభన్, దున్న బాలకృష్ణ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలోని చిన్నపల్లివీధిలో దసరా శరన్నవరాత్రులు సందర్భంగా అనేక మంది మహిళలు తెలంగాణ సంస్కృతిలో ప్రధానమైనటువంటి బతుకమ్మ సంబరాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు చుటు ప్రక్కల రైతుల పొలాలకు వెళ్లి అందమైన రంగు రంగుల పూలను సేకరించి బతుకమ్మను సుందరంగా తీర్చిదిద్దారు. ఇలా తీర్చిదిద్దిన బతుకమ్మలను వీధి మధ్యలో పెట్టి కల్లాపి చల్లి దీపాలను వెలిగించి బతుకమ్మ పాటలతో ఎంతగానో సందడి చేశారు. అర్థవంతమైన అనేక బతుకమ్మ పాటలు స్థానికులను ఎంతగానో అలరించాయి. ఈ ప్రాంతానికి సరికొత్తగా పరిచయం చేసిన బతుకమ్మ సంబరాన్ని తిలకించేందుకు చుట్టుప్రక్కల ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అర్ధరాత్రి వరకు కొనసాగిన సంబరాల అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువుకు మహిళలు తీసుకు వెళ్లి నిమజ్జనం చేశారు.

ఐతమ్‌లో ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ 2025 ప్రారంభం

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో రీసెర్చ్ అండ్ రిఫరెన్స్ ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ 2025 కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కు సంబందించిన అన్ని బ్రాంచ్ ల విద్యార్థులకు ఇన్నోవేషన్ కౌన్సిల్ సెప్టెంబర్ 22, 23 తేదీలలో ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ 2025ను కొనసాగి స్తున్నారు. ఈ పోటీలకు 60 జట్లుకు గాను 400కు పైగా విద్యార్థులు హ్యాక్‌థాన్‌లో పాల్గొని తమ సృజ నాత్మక ఆలోచనలు, సమస్యల పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శించారు. కఠినమైన మూల్యాంకన ప్రక్రియ తర్వాత, 50 జట్లను ఫైనల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్‌లో ఐతమ్ ను ప్రాతినిధ్యం వహించడానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్ శ్రీనివాసరావు, స్వాక్ డాక్టర్ జి. సతీష్ కుమార్, సిఈఒ ఐతమ్ రైజ్ జ్యూరీ మనోజ్ కుమార్ బడగరవాల, డాక్టర్ సంతోషకుమార్ డీన్ ప్లేసెమెంట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.రఘువీర్, కోఆర్డినేటర్ జె సురేష్, డి. గిరీష్ కుమార్ లు పాల్గొని విద్యార్థుల సృజనాత్మకత, జట్టు పని నైపుణ్యాలను ప్రశంసించారు.

కలెక్టర్‌ను కలసిన జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ పొన్నాడ రవి కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మన ఊరు, మన బాధ్యత కార్యక్రమాన్ని చేపడుతున్న జిల్లా ఎన్విరాన్మెం ట్ చైర్మన్ పొన్నాడ. రవి కుమార్, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం. శివతేజలు జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను మర్యాదపూర్వకంగా కలసి జిల్లాలో ప్లాస్టిక్ నిషేధం కోసం చేపడుతున్న కార్యక్రమాలు, అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లాలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేస్తున్నట్లు వివరించగా, సానుకూల బాధ్యతతో స్పందించి, మన ఊరు, మన బాధ్యత కార్యక్రమాలను లయన్స్ క్లబ్ సెంట్రల్ ద్వారా చేద్దామన్నారు. అనంతరం గుడ్డ సంచులను వెయ్యికి పైగా పంపిణీ చేసారనే విషయం తెలిసిందని, అందుకు సంతోషంగా ఉందని, ఇక నుండి విరివిగా కార్యక్రమాలను కలిసి చేపడదామన్నారు.

నారుమడుల కోసం కొబ్బరి కాయలు పరిశీలన

విశాలాంధ్ర-కవిటి: కొబ్బరి నారుమడుల కోసం నాణ్యమైన కొబ్బరికాయల కోసం కోకోనటు అభివృద్ధి బోర్డు ఏపీ డెప్యూటీ డైరెక్టర్ మంజునాధ రెడ్డి, ఒడిషా, కర్ణాటక డెప్యూ టీ డైరెక్టర్లు వేగువాడ ఫామ్, ధనశేఖర్‌లు సోమవారం కవిటి మండలంలో భైరిపురం, చండిపుట్టుగ, నెలవంక, కపాసుకుద్ది, బొరివం క, బెజ్జపుట్టుగ గ్రామాల్లో చికాఫ్ ద్వారా కొబ్బరి నారుమడుల కోసం అన్వేషణ చేశారు. నాణ్యమైన కొబ్బరికాయలను మార్కెటు ధర కంటే 30 శాతం అధికంగా ఇచ్చి కొనుగోలు చేస్తామని తెలిపారు. అలాగే రైతులు, రైతు కూలీల కోసం రూ. 140లు చెల్లిస్తే ఏదైన ప్రమాదం సంబవిస్తే ఆసుపత్రి బిల్లు రూ.3.50 లక్షలు, ప్రాణహాని జరిగితే రూ. 7లక్షల వరకు కవరేజ్ అవుతుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో చికాఫ్ చైర్మన్ జోహర్బన్, డైరెక్టర్లు ఆరంగి శివాజీ బోర్ర వెంకటరమణ, రాజు, రైతులు పాల్గొన్నారు.

భూలోకమాత అమ్మవారికి మకరతోరణం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం గొంద్యాల పుట్టుగలో వెలసిని శ్రీ భూలోకమాత అమ్మవారికి భక్తులు సోమవారం మకరతోరణం సమర్పించారు. ఆ గ్రామానికి చెందిన పాండవ రామారావు రూ. 15 వేలు, ఇంటెనెక గడ్డెమ్మ రూ.10 వేలు, దేవాడ. లోకనాధం రూ.10 వేలు, బల్ల చలపతి రూ.10 వేలు, కోళ్ల బాబురావు రూ. 10 వేలు ఆర్థిక సాయంతో మకరతోరణం తయారు చేసి అమ్మవారికి అలం కరించారు. వారిని ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

కోట దుర్గమ్మను దర్శించుకున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: పాలకొండ లో వెలిసి ఉన్న ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ కోట దుర్గ అమ్మ వారిని దర్శించుకున్న మాజీ స్పీకర్ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులు, శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మొద టి రోజు అమ్మవారిని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.అనంతరం. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. దర్శనం చేసుకున్న అనంతరం తమ్మినేని దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాలకొండ మాజీ ఎం ఎల్ ఎ విశ్వస రాయి కళావతి పాల వలస మణికంఠబాబు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబా బు రాష్ట్ర వంచా యతీరాజ్ జాయింట్ సెక్రటరీ వావిలిపల్లి మురళి ఎంపీపీ కర్ణేన దీప జడ్పిటిసి బెజ్జపురం రామారావు అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, జల్లు బలరాం నాయుడు, బొడ్డేపల్లి నారా యణమూర్తి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతీదేవి పూజ

విశాలాంధ్ర-కవిటి: కవిటిలోని కళ్యాణీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం సరస్వతి పూజను ఘనంగా నిర్వహించారు.ప్రతీ ఏటా పాఠశాలలు సెలవులు,నవరాత్రుల ప్రారంభం రోజున సరస్వతి పూజలు సాంప్రదాయంగా చేస్తుంటారు. ప్రిన్సిపాల్ బిందుమాధవి ఆధ్వర్యంలో విద్యాభివృద్ధి కి కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా ప్రారంభమైన దేవీనవరాత్రులు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలో పలు గ్రామాల్లో దేవీ నవరాత్రులు సోమవారం ఘనంగా ప్రారంభమైనవి మొదటి రోజు దుర్గామాత అమ్మవారి విగ్రహంకు పంచభూతాలు సాక్షిగా ప్రాణ ప్రతిష్ట, ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో మహిళలు,యువకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పనిగంటలు పెంపునకు నిరసనగా ఆందోళన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఫ్యాక్టరీలు, షాపులు, సంస్థల్లో కార్మిక చట్టాలను మార్చేసి 8 నుంచి 10 పనిగంటలను పెంపునకు నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఎన్‌ఏసీఎల్ ఇండస్ట్రీస్ (అరిణాం అక్కివలస) ఆవరణలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. తేజేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 19న అసెంబ్లీలో ఎన్డీఏలో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ సభ్యులందరూ ఆమోదించారన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేవరకు ఆందోళన కొనసాగిస్తావ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున అగ్రికెమ్ కార్మికుల యూనియన్ నాయకులు అంబటి సత్యనారాయణ, టి.రవికుమార్, లింగాల రామప్పుడు, మాన్యం రమణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రక్తదానం ఆవశ్యతను తెలుసుకుని స్వచ్ఛందంగా ముందుకు రావాలని శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఈవీ నాగోజీ, పీజే బ్లడ్ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ పీజే నాయుడు అన్నారు. ఈ నెల 25 జాతీయ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా సోమవారం పీజే నాయుడు బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తనిల్వలు తక్కువగా ఉండడంతో అత్యవసర, శస్త్ర చికిత్స సమయాల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా 54 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్.తారకరామారావు, విభాగాధిపతి పైల భానోజీరావు తదితరులు పాల్గొన్నారు.

జీడిపరిశ్రమల అభివృద్ధి తోనే వలసలు నివారణ

అసెంబ్లీలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ లో జీడి పరిశ్రమల అభివృద్ధి తోనే వలసలు నివారణ సాధ్యమవుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.సోమవారం అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో జీడిపరిశ్రమలు,జీడిరైతుల సమస్యలపై ఆమె ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.25 లక్షల ఎకరాలలో జీడి వంట సాగవుతున్న పలాస ప్రాంతంలోనే 25 వేల ఎకరాలలో జీడివంట సాగవుతుందన్నారు.తెల్ల బంగారంగా గుర్తింపు పొందిన పలాస జీడిపరిశ్రమల ద్వారా ఎంతో మందికి జీవనోపాధి కలుగుతుందన్నారు. మన రాష్ట్రంలో సెస్ విధానం అమలవుతుందని, పక్క రాష్ట్రాల మాదిరిగా జీడి పంటపై సెస్ విధానం రద్దు చేస్తే రైతులకు బస్తాకు రూ.150 రూపాయలు మిగులుతుందన్నారు. జీడివంటపై ధరల స్థిరీకరణ చేయలేకపోయామని,సెస్సు రద్దు చేస్తే రైతులకు కొంత ఊరట కలుగుతుందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో 2014లో గతంలో సెస్ విధానం రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2020లో వైసిపి ప్రభుత్వం రైతులు ఇబ్బందులను పట్టించుకోకుండా మళ్ళీ సెస్ విదానం తీసుకువచ్చిందని,ఈ విధానం రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జీడిపరిశ్రమలు అభివృద్ధికి సెంట్రల్ ఎక్సటెంట్ ఆఫ్ క్యాష్యు నుంచి పది కోట్ల రూపాయలు మంజూరు అయినా స్థల సమస్య వల్ల ముందుకు వెళ్లలేకపోయామన్నారు. జిల్లా మంత్రి వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నారని, ఆయన దీనిపై ప్రత్యేక చొరవ చూపి స్థల సమస్య పరిష్కరిస్తే జీడి పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని తద్వారా వలసల జిల్లాగా పేరొందిన శ్రీకాకుళం జిల్లాకు పరిశ్రమల ద్వారా ఎంతో మందికి జీవనోపాధి కలిగి వలసల నివారణకు దోహదపడుతుందన్నారు.పలాస జీడిపంటపై యువనాయుకుడు మంత్రి నారా లోకేష్ కేంద్ర వ్యవసాయశాక మంత్రితో చర్చించినందుకు పలాస తరుపున లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రైతులకు మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా కూడా వలసలు నివారించగలమన్నారు.పలాసకు ఆఫ్రికా వంటి ఇతర దేశాల నుంచి జీడిపిక్కలు దిగుమతి అవుతుంటాయని ఇతర పోర్టులలో లేని విధంగా విశాఖ పోర్టులో ప్యాకింగ్ మెటీరియల్ పై 18 శాతం టాక్స్ వసూలు చేస్తున్నారని వాటిని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అరుకు కాఫీ మాదిరిగా పలాస జీడిపప్పును అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావాలని కోరారు.

విద్యార్థులకు క్రమశిక్షణ కృషి అవసరం

-జేఎన్టీయు ప్రొఫెసర్ డాక్టర్ మురళీ కృష్ణ.

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఐతమ్ కళాశాలలో మొదటి ఏడాది బిటెక్, ఎంబిఏ, ఎమ్సిఎ, మరియు బిసిఎ విద్యార్థుల కోసం ప్రత్యేక మోటివేషన్ తరగతులను నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త, ప్రేరణాత్మక వక్త ప్రొఫెసర్, డాక్టర్ కె.వి.ఎస్ జి. మురళీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శం చేశారు. ఈ సందర్భంగా ఆయన విజయ సాధనలో స్వీయ విశ్వాసం, క్రమశిక్షణ, కృషి, సానుకూల దృక్పథం ఎంత ముఖ్యమో ప్రేరణాత్మకంగా వివరించారు. భవిష్యత్తు కెరీర్‌లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు నైపుణ్యాలు, దృఢ సంకల్పం అవసరమని విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నాగేశ్వరరావు తో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్. శ్రీనివాసరావు, డీన్ స్టూడెంట్ ఎఫైర్స్ డాక్టర్ శాంతికుమార్, డీన్ డి. డాక్టర్ విష్ణుమూర్తి, బిఎస్. %అ% హెచ్. హెచ్‌ఓడీలు డాక్టర్ రమణయ్య, డాక్టర్ రత్నమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం.

విశాలాంధ్ర - పోలాకి : పోలాకిలో సోమవారం నుండి దేవీ నవరాత్రి మహోత్సవాలు రంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు అర్చకులు మహేంద్ర మాట్లాడుతూ అమ్మ రోజుకొక అవతారంతో 11అవతారాలు వెల సిల్లుతుందని తెలిపారు. పరిసర భక్తులకు రోజు కొక అవతారంతో తల్లి భక్తులకు దర్శనమిస్తుందని తెలిపారు. ఈ మేరకు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

బోరుభద్ర లో ప్రారంభమైన దుర్గాదేవి ఉత్సవాలు

విశాలాంధ్ర సంతబొమ్మాళి. ఈ మండలం బోరుభద్ర బస్టాండ్ లో సోమవారం శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. గ్రామ పురోహితులు బురాడ శ్రీనుబాబు భవాని స్వాములు తో పూజలు, అభిషేకాలు చేసారు. భవానీల గురుభవాని కొత్తూరు సత్యం ఆధ్వర్యంలో, భవానీ లు మాలధారణ చేసారు. వీరందరు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు చేసారు. సాయంత్రం స్థానిక మహిళలు ఆధ్వర్యంలో లలితా సహస్ర నామాలు పారాయణం చేసారు. భక్తులు, గ్రామస్తులు, యువకు లు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా దేవీ నవరాత్రులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండల కేంద్రంలో కోటబొమ్మాళిలో కళింగవైశ్య సంఘం అద్వర్యంలో సోమవారం నుండి దుర్గనవరాత్రుల పూజా మహోత్సవాలు అత్యంత భక్తి శద్దలతో ప్రారంభమయ్యాయి. ఈ తోమ్మిది రోజులు పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులందరికి అమ్మవారు దర్శన భాగ్యం కలుగుతుంది. అలాగే ప్రత్యేక పూజలు స్థానిక పురోహితులచే నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి తీర్ధ ప్రసాధాలు స్వీకరించాలని సంఘం సభ్యులు కోరాడ ప్రతాప్ గుప్త,తంగుడు మణికంఠలు, సకలాభక్తుల గణపతి, అనిల్, లాడి చిన్నబాబు, అందవరపు వినీత్‌కుమార్‌లు కోరారు.

కళలకు చిరునామ 'డాక్టర్.టి.నీరజ సుబ్రహ్మణ్యం'

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: కళలకు చిరునామ "డాక్టర్.టి.నీరజ సుబ్రహ్మణ్యం" అని, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా. టి. మణికంఠ అన్నారు. స్థానిక బాపూజీ కళామందిరంలో బాలు స్వర నీరాజనం.5, గత రెండు రోజుల నుండి జరుగుతున్న విషయం విదితమే, ఇందులో భాగముగా సోమవారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ప్రశంసలందుకున్న డాక్టర్ .టి .నీరజ సుబ్రహ్మణ్యంకు, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందించారు. అనంతరం యునైటెడ్ ఎంజీవోస్ వక్తలు మాట్లాడుతూ నృత్యకళాకారిణిగా, క్రమశిక్షణతోకూడిన విద్యను బోధిస్తూ, అందరిమన్ననలూ పొందిన నీరజ సుబ్రహ్మణ్యం, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డును అందుకున్నారని, ఎంతో మంది విద్యార్థులను నృత్య కళారంగంవైపు మళ్లించారన్నారు. అంతరించిపోతున్న కళలకు ప్రొత్సాహం అవసరమని, అందుకోసం డాక్టర్.టి.నీరజ సుబ్రహ్మణ్యం ఎంతో కృషి చేస్తున్నారని, అటువంటి వ్యక్తిని ఈ రోజు సత్కరించుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా. మంత్రి వెంకటస్వామి, జై శ్రీరామ్, మణిశర్మ, సౌజన్య పట్నాయక్, మధుబాబు, జిల్ ఫౌండేషన్ సత్య సాయి, జాడ సాయి, జేసీ దూసి.సంతోష్, జేసీ ప్రవీణ్ సింగూరు, సాయి బాబా, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు వెంకట రమణ, శివ తదితరులు పాల్గొన్నారు.

చెత్త వేసే స్థలాన్ని పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-పోలాకి: పోలాకి మేజర్ పంచాయితీలో రోజురోజుకి బీసీ కాలనీ పురవీధుల్లో పేరుకు పోతున్న చెత్తాచెదారాన్ని వేసేందుకు స్థలం నేటికీ నిర్ధారించలేని దుస్థితి కనిపిస్తుంది. ప్రభుత్వ స్థలాలు వందలాది ఎకరాలు ఉన్నప్పటికీ గత నాలుగేళ్లుగా మండల అధికారులు ఎప్పటికప్పుడు స్థలము చూసేందుకు పర్యటన పర్యవేక్షణ పరిశీలన తప్ప ఈ సమస్య తీరటం లేదని సర్పంచ్ మజ్జి రవణమ్మ లక్ష్మీనారాయణ స్థానికులు అంటున్న మాటలు సోమవారం మండల తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రవికుమార్, ఈవోపి ఆర్ డి పద్మావతి, పంచాయతీ సెక్రెటరీ చంద్రావు, బిజెపి నాయకులు జిల్లా సెక్రెటరీ చింతు పాపారావు, కార్యదర్శి పైల కావ్య, మండల ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ, మండల అధికారులు పల్లి పేటలో స్థలం పరిశీలించారు.

పాముకాటుకి చిన్నారి మృతి

విశాలాంధ్ర-నందిగాం: మండలం మొండ్రాయి వలస గ్రామానికి చెందిన సీపాన శ్రీనిధి (10) పా ముకాటుకి గురై మృతి చెందింది కుటుంబ సభ్యులు తెలిసిన వివదాలిలా ఉన్నాయి. శ్రీనిధి ఆదివారం రాత్రి భోజనం చేసి పండుకుంది అర్ధరాత్రి సమ యంలో ఏదో కరచినట్లయ్యిందని తల్లిదండ్రు లైన శివ పవిత్రకు చెప్పింది. జెర్రి కరిచిందని తల్లి దండ్రులు మిన్నకుండి.తెల్లవారే సరికి నోట్లో నుంచి తెల్లటి నురుగులు రాగా పాము కరిచిందని భావించి హుటా హుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. శ్రీనిధి అదే గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది. శ్రీనిది మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు నెలకొన్నాయి.

నర్సిపురంలో కొలువు దీరిన కనకదుర్గ

విశాలాంధ్ర-నందిగాం: మండలంలోని నందిగాం, నర్సిపురం, కాపుతెంబూరు గ్రామాల్లో భక్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి వేడుకగా ప్రారంభమయ్యాయి. మండపాలలో దేవి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పలు సాంస్కృతిక కార్యకలాపాలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

'చింతాడ' చదువుకున్న అజ్ఞాని

- ప్లాంట్ నిర్మించి తీరుతాంల
- బహిరంగ చర్చకు సిద్ధమా
- ఉద్ఘాటించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అటు వంటి పరిశ్రమలు ఎలా నిలువు చేయాలని ఆలోచన చేసే వైసీపీ నాయకుడు చింతాడ రవికుమార్ చదువుకున్న అజ్ఞాని అని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీతా సాగర్ అన్నారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ తనకు తాను డిగ్రీలు పీహెచ్డీలు చేసిన వ్యక్తిని చెప్పుకోవటం కాదని నీ వ్యక్తిత్వం కోసం ప్రజలు చెప్పుకుంటారని అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ ను విమర్శించే స్థాయి నీకు లేదని పదే పదే వ్యక్తిగత దూషణకు దిగుతున్నారని అన్నారు. ఒక ఇంట్రెస్ట్ ఏర్పాటు చేయడానికి భూమిని కోరడంలో తప్పు లేదని అది ఎవరైనా చేసే పని అని తెలిపారు.2019 నుంచి 24 వరకు మీరు చేసే అభివృద్ధి చెప్పుకోవాలి తప్ప వ్యక్తులను విమర్శించడం కాదన్నారు. ఆముదాలవలస కు వెలుగులు నింపాలన్న ఉద్దేశంతోనే పవర్ ప్లాంట్ నిర్మాణం చేపడుతుంటే దాన్ని అడ్డుకోవ డం సరికాదని హేతుపరికారు. ప్లాంట్ నిర్మాణం జరిగితే 25 వేల ఉద్యోగాలు వస్తాయని అది చూసి ఓర్వలేని చింతాడ రవికుమార్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాంట్ నిర్మించి తీరుతామని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బోర గోవింద రావు అన్నారు. జిల్లా ప్రెస్ ద్వారా తన వ్యక్తిగత ఇమేజ్ను పెంపొం దించుకోవడానికి ప్రయత్నిస్తున్న చింతాడ ఇటువంటి దూషణ మాటలు తగదని తెలుసుకోవాలన్నారు. ఒళ్ళు బలుపుతో కూడిన తిమ్మిర్లతో చింతాడ మాట్లాడుతున్నారని తానుక ఒక గ్రామస్థాయి నాయకుడు కూడా కాదని తెలుసుకోవాలన్నారు. జిల్లా మీడియా తో సమావేశాలు నిర్వహించి సంబంధం వెతుక్కుని పెళ్లి చేసుకో వాలని హితవుపలికారు. తమ నాయకుడిని విమర్శించే స్థాయికి చింతాడు ఇంకా ఎదగలేదు అన్నారు. కేవలం ప్యాకేజీల కోసమే ప్లాంట్ వద్దు అని అంటున్నారని ప్యాకేజీలు అందిపోతే సమస్యపై గొంతు విప్పే ఆలోచన వారికి ఉండదని ఉదాహరణగా టెక్కలి వైసీపీ నాయకులను ఉద్దేశించి అన్నారు. వద్దని వైసిపి వారు కావాలని మేము పోరాటం చేస్తామని అందుకు సిద్ధమేనా అని నిలదీశారు. వైసీపీ నాయకుడు బహిరంగ చర్చికి సిద్ధమైతే ప్లాంట్ కు సంబం ధించి మేధావుల ద్వారా చర్చించేందుకు దమ్ముంటే సిద్ధపడాల న్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని అభివృద్ధి జరిగితేనే భవిష్యత్ తరాలు బాగుపడతాయని పిఏసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిరం తరం పోరాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్ పై అబాండాలు వేయటం సరికాదు అన్నారు. వైసీపీ నాయకులు అభివృద్ధిని చూసి వారు లేక విమర్శలు చేస్తున్నారని వారు చేసే ఆరోపణలను ఖండిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు నూకరాజు అన్నారు. బొనెల అప్పా రావు, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు రాంబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత, నాగళ్ళ మురళీధర్ లు అభివృద్ధిని అడ్డుకోవద్దని కోరారు.

బదిలీ అయిన గురువులకు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలంలోని ముద్దాడపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేసి వివిధ పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి విజయమ్మ, ఉపాధ్యాయులు పైడి శ్రీరామమూర్తి, సీహెచ్ గోవిందరావు, యుఎస్ ప్రసాదరావు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సమర్పణ కుమారి, ఉపాధ్యాయులు రవికుమార్, ఎ.నర్మద తోపాటు పాఠశాల కమిటీ చైర్మన్ ఎం.స్వాతి, ఆదినారాయణ, హరి, యమున తదితరులు పాల్గొన్నారు.

చిన్న కోరాడలో స్వస్థ నారీ-ససస్థ పరివార్

విశాలాంధ్ర,హిరమండలం సోమవారం హిరమండలం మేజర్ పంచాయతీలో చిన్నకోరాడ ప్రాథమిక పాఠశాలలో స్వస్థనారీ -ససస్థ పరివార్ కార్యక్రమం వైద్యా ధికారి డాక్టర్ పి. సాయికుమార్ డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సేవలు అందజేశారు ఈకార్యక్రమంలో గర్భిణులు, తల్లులు, పాల్గొన్నారు వారికి అవసరమగువైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులును అందచేశారు. గర్భిణీ లకు, తల్లులను కౌమార బాలికలను సమావేశ పరచి స్త్రీలు పటి ష్టంగా, ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా పటిష్టంగా ఉంటుందని, తద్వారా దేశం పటిష్ట మౌతుందని హిర మండలం పి హెచ్ సి వైద్యా ధికారి డా.. సాయికుమార్ తెలియజేశారు ఈకార్యక్ర మంలో వైద్యధి కారులు తో పాటు పి హెచ్ ఎన్ ఆర్ ఆదిలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పీ కవిత ఆరోగ్యసహా యకులు జి రామారావు సి హెచ్ రమాబాయ్, ఆశ కార్యకర్తలు బూర కృష్ణ వేణి, ఎస్ పార్వతి సి హెచ్ మాలతి కోడూరు పద్మ లు పాల్గొన్నారు

లక్ష్మీపురం పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర సంతబొమ్మాలి. సంతబొమ్మాలి మండలం లక్ష్మీపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో గల విద్యార్థులందరికీ సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. అదే పాఠశాలలో గతంలో చదువుకున్న విద్యార్థి కింజరాపు శ్రీధర్ ఆర్థిక సహాయంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈయన బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు రెడ్డి సూరిబాబు మాస్టర్ శ్రీధర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు శ్రీధర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కింజరాపు సురేష్, బాడన చిన్నమనాయుడులు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులు కుటుంబాలకు ఆర్థిక సహాయం

ఇద్దరికి 20 వేల రూపాయలు అందజేత

విశాలాంధ్ర, సంతబొమ్మాలి: జీవించు జీవితాన్నివ్వు అనే థీమ్‌తో, సంతబొమ్మాలి మండలం బడేకుప్పన్న పేట కార్యస్థానంగా నిరంతర సేవలు అందిస్తుంది. ఇందులో భాగంగా కే.పీ స్పందన ఫౌండేషన్, సోమవారం మందుల కొనుగోలుకోసం రెండు కుటుంబాలకు పదివేల రూపాయలు చొప్పున అందజేశారు. నరసాపురం పంచాయతీ, ఆకుల సతీవాణిపేట గ్రామానికి చెందిన ఇచ్ఛాపురం యోగి కుటుంబానికి10 వేల రూపాయలు, వడ్డివాడ కు చెందిన కొవ్వూరు చిన్నారావు కుటుంబానికి 10వేలరూపాయలు అందజేశారు. యోగి 'ఎముక మజ్జ క్యాన్సర్'తో బాధపడుతుండగా, చిన్నారావు 'ఎపిలెప్సీ' తో బాధ పడుతూ కూలీ పనులకు వెళ్లలేక, రోజూ ఫిజియోథెరపీ చేయించుకోవాల్సి వస్తుంది. ఈకార్యక్రమంలో సంస్థ క్రియాశీల సభ్యులు షణ్ముఖ మాస్టర్, నరసాపురం సర్పంచ్ దుక్క భూషణ్ రెడ్డి, అవ్వన్న, మల్లేసు, రవి, అశ్వని పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో దేవి శరన్నవరాత్రి

ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ చిన్నాల

విశాలాంధ్ర, జలుమూరు, : ఆశ్వీజ మాసం శుక్లపక్షం పాడ్యమి తిథి సోమవారం ఉదయం వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రు ఉత్సవాల కార్యక్రమంలు ఘనంగా నిర్వహించగా సారవకోట మండలం కుమ్మరిగుంట గ్రామంలో జరిగిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మరియు అవలింగి మండల కేం ద్రం సారవకోట కేంద్రంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో మండల అధ్యక్షులు చిన్నాల కూర్మనాయుడు పాల్గొని అమ్మకు ప్రత్యేక పూజలు చేపట్టి అమ్మ ఆశీర్వచనాలు అందుకున్నారు అదేవిధంగా ప్రముఖ పుణ్యక్షేత్రం జలుమూరు మండలం శ్రీముఖ లింగం లో కొలువైన్న శ్రీ మధుకేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో చరిత్ర కలిగిన శ్రీ వారాహి అమ్మ వారిని అనేక మంది భక్తులు దర్శించి కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు మహిళల కుంకుమ పూజలు నిర్వహించారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్రచహిరమండలం, పాతపట్నం : ఉత్కలాంధ్రుళ ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవా లు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు ఘనంగా జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల న చేసి ఉత్సవాలు ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజ లు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించడం చాలా సంతోషకరమని అన్నారు. అలాగే ప్రతి దసరాకు అమ్మవారి ఆలయా నికి వచ్చే భక్తులకు ఆలయం ప్రాంగణంలో వేలాది మందికి తన సొంత ఖర్చులతో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టి వాసుదేవరావు, ఆలయ సిబ్బంది, టిడిపి మండల అధ్యక్షులు పైల బాబ్జితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ కొత్త పన్నులపై వినియోగదారులకు అవగాహన తప్పనిసరి

రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ ఎల్వీ.చలం

విశాలాంధ్ర-పలాస: కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న వస్తు సేవల పన్ను(జీఎస్టి) నేటి నుండి తగ్గింపు పట్ల వినియోగదారులకు అవగాహన తప్పనిసరి అని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ ఎల్ వెంకటాచలం అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద మధ్యతరగతి వినియోగదారులు కొనుగోలు చేసే దాదాపు 375 రకాల ఉత్పత్తులపై పన్ను రేట్లు తగ్గించడం వినియోగదారులకు కొంత ఊరట లభించిడం పట్ల హర్షం వ్యక్తం చేశారు... వంటగది సరుకులు కొన్ని ,విద్యార్థి వినియోగించే పుస్తకాలు పెన్నులు స్టేషనరీ తదితరాలపై అలాగే ఇన్సూరెన్స్ కు సంబంధించి జీరో పన్ను విధించడం ఉపయోగకరమైనదని అన్నారు. రైతులు వినియోగించే ఎరువులు పురుగు మందులు ట్రాక్టర్లు పై 12శాతం నుండి ఐదు శాతం తగ్గించడం నిత్యవసర సరుకులు 18 శాతం నుండి 5 శాతం తగ్గిం చడం ఔషధాలు సంబంధించి 12 శాతం నుండి5 శాతం తగ్గించడం క్యాన్సర్ వంటి సంక్లిష్ట వ్యాధులకు వినియోగించే 36 ఔషధాలపై పూర్తి జీఎస్టీ తొలగించడం చాలా ఉపయోగకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి అమలు చేయనున్న నూతన విధానము పకడ్బందీగా అమలు చేసేందుకు ఆదేశాలు జారీ చేయడం పట్ల వినియోగదారులు హర్షం తెలుపుతున్నారన్నారు.అయితే కొత్తగా టాక్స్‌కి మార్పులను విని యోగదారులు విక్రయించేటప్పుడు అమ్మకపు దారులు టాక్స్ కు సంబంధించి అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందన్నారు .పాత ధరలకే అమ్మే విధంగా జరిగితే సంబంధిత జీఎస్టీ అధికారులకు వినియోగ దారులు ఫిర్యాదులు చేయాలని తెలిపారు సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ చేసి వినియోగదారులకు బాసటగా నిలవాలని కోరారు

భక్తులు ప్రశాంత దర్శనానికి పక్కా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ స్వప్నికల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర, కోటబొమ్మాళి: స్థానిక శ్రీ కొత్తమ్మ తల్లి శతాబ్ద ఉత్సవాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకొనే విధంగా అవసరమైన పక్కా ఏర్పాట్లు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం కోటబొమ్మాళిలోని వంశధార హైస్కూల్ మైదానంలో భక్తులు, పర్యాటకులకు కొత్త అనుభూతిని కల్పించే విధంగా ఉత్సవాల్లో తొలిసారి ఆకర్షణగా నిలిచే హెలికాప్టర్ రైడ్ హెలిపాడ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరిసర ప్రాంతాలను తిరిగి అధికారులకు సూచనలను జారీ చేశారు. వంశధార హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెలికాప్టర్ రైడ్ టికెట్ల కౌంటర్‌ను పరిశీలించారు. పరిసరాలలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హెలికాప్టర్ రైడ్ కు వచ్చే పర్యాటకులు కూర్చునేదుకు వీలుగా పెండాల్ ను ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ వద్ద ఫైర్ సేఫ్టీ, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల వాహనాల పార్కింగ్, తాగునీటి సదుపాయం, రాకపోకలకు ఇబ్బంది లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను ఆదేశించారు. అనంతరం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసిన క్యూలైన్లలో తిరిగి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తన్ తల్లి గర్భగుడి వద్ద క్యూలైన్లో వచ్చే భక్తులు దర్శనం అనంతరం వెళ్లేందుకు ఏర్పాటుచేసిన క్యూలైన్లను నిష్టంగా పరిశీలించారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీకొత్తపల్లి శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా భక్తులు తాకిడి ఎక్కువగా ఉండే అవ కాశం ఉన్నందున ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిష్టగా తీసుకుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచా లకులు సుధాకర్, ఆర్. అండ్. బి ఎస్. ఈ సత్యనారాయణ, నెహ్రూ యువ కేంద్ర సహాయ సంచాలకులు వెంకట్ ఉజ్వల్, జిల్లా పంచా యతీ అధికారి భారతీ సౌజన్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధి కారి కె.చెన్నకేశవరావు, ఆర్డిఓ ఎం. కృష్ణమూర్తి, తాసిల్దార్ ఆర్. అ ప్పల రాజు, ఎం.పీ.డీ.వో కుప్పిలి ఫణీంద్ర కుమార్, డీఎస్పీ లక్ష్మణరావు, రూరల్ సీ.ఐ శ్రీనివాసరావు, కొత్తమ్మ తల్లి ఆలయ ఈ. వో వాచర్లరాధా కృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు ప్రమాదకరం పవర్ ప్లాంట్

- జీవించే హక్కు కోసం ఉద్యమించండి

విశాలాంధ్ర -సరుబుజ్జిలి: అద్దురుపేటలో నిర్వహించిన థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేక బహిరంగ సభలో వక్తల పిలుపు మానవాళి మొనగడకు పర్యావరణానికి విఘాతం కలిగించే థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేకంగా జీవించే హక్కు కోసం పోరాడాలని మానవ హక్కుల వేదిక ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త వి.ఎస్ కృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. లక్ష్మి, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ.యోగి పిలుపునిచ్చారు. సోమవారం అద్దూరిపేట సెంటర్లో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ పోరాట కమిటీ అధ్యక్షులు సురేష్ దొర, సింహాచలం రవి కాంత్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు, సి పి ఐ జిల్లా నాయకు లు శ్రీనివాస్ నాయకులు న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాంద్ర ప్రకాష్, తమాడ సన్యాసి రావు, లిబరేషన్ పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేష్, దళిత కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వంకల మాధవరావు, ఉదయభాస్కర్, కోత ధర్మారావు, బెలమల ప్రభాకర్, తదితరులు మాట్లాడుతూ ప్రకృతి పర్యావరణం పచ్చదనాన్ని విధ్వంసం చేస్తూ మానవాళి మనుగడ ప్రమాదకరమైన థర్మల్ పవర్ ప్లాంట్ పై ఆదివాసీలు రైతులు పవర్ ప్లాంట్ వద్దను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. 3200 మెగా వాట్స్ థర్మల పవర్ ప్లాంట్ అత్యంత ప్రమాదకరమైనదని, వ్యాధులకు కారణం అవుతుందని, ప్రపంచ దేశాల పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యన్యాయ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని, బొగ్గుతో ఉత్పత్తి అనేది ప్రాణాంతకం అని దీన్ని ఆపాలని అన్నారు. పర్యావరణం, పచ్చదనం, ప్రకృతి వ్యవసాయం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పవర్ ప్లాంట్‌తో ఉద్యోగాలు వస్తాయని చెప్పడం ఒట్టి బూటకం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే పునరాలోచించి ఈ పవర్ ప్లాంట్ ప్రతిపాదన విరమించుకున్నట్టుగా ప్రకటన చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. 24 ఆదివాసి గ్రామాలు 30 మైదాన గ్రామాలకు రెండు మండలాలకు అత్యంత ప్రమాదకరమైనది పవర్ ప్లాంట్ అని, పవర్ ప్లాంట్ ప్రతిపాదన ఆవకపోతే పరిసర ప్రాంత రైతాంగంతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత విస్తృతంగా ముందుకు నడుపుతామని, ఈ ఉద్యమానికి సంఘీభా వంగా అన్ని ప్రాంతాలకు ప్రజానీకం కదిలి వస్తారని వారు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు మొగ్గు చూపాలి

ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్

విశాలాంధ్ర -నరసన్నపేట: జిల్లాలోని రైతాంగం ప్రకృతి వ్యవసాయం పట్ల మొగ్గు చూపాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్, పూజారి సత్యన్నారాయణ అన్నారు. సోమవారం మండలంలోని దేవాది గ్రామంలో ధర్మాన జగన్నాధరావు, మెండ శశిభూషణరావు, భగిలేటి రామారావు, ధర్మాన అసిరినాయుడు తదితరులు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా 20ఎకరాల వరి పంటకు జిల్లేడు ద్రావణా న్ని డ్రోన్ ద్వారా పిచికారి చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్ట్ మేనేజర్, సత్యన్నారాయణ మాట్లాడుతూ జిల్లేడు ద్రావణం వరికి పిచికారి చేయటం వలన పంటలో రసం పీల్చే పురుగును నివారించటమే కాక పంట ఎదుగుదలతో పాటు చేను నల్లగా మారి, గింజ నాణ్యతతో పాటు, మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాషి యం అందిస్తుందని తెలిపారు. దీనివలన రసాయనిక ఎరువులు లేనిచోటు తీరుస్తుందని, అలాగే డ్రోన్‌తో పిచికారి చేయటం వలన రైతులకు ఖర్చు తగ్గుతుందని, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్, తోట రమణ, సిబ్బంది, కె.రాజేశ్వరమ్మ, కమలమ్మ, రమాదేవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ప్రారంభం



విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణంలో సోమ వా రం శ్రీ దేవి శర న్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమ య్యాయి. స్థానిక జై దుర్గాభవాని టాక్సీ యూనియన్ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఈఉత్సవాల్లో సత్యవరాగ్రహార పురోహితులు, మావు దూరు జగదీష్‌బాబు సోదరుల పౌరహిత్యంలో అమ్మవారుకు పలు రకాల పుష్పాలతో అలంకరించి, వేద మంత్రోఛ్ఛారణల మధ్య పూజ లు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారును దర్శించుకున్న భక్తులకు అమ్మవారి గాజులు. ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో జై దుర్గా భవానీ టాక్సీ యూనియన్ ప్రతినిధులు, శ్రీ దేవి మూలవిరాట్ విగ్రహం దాతలు, డి.స్వర్ణ కుమార్, హిమబిందు దంపతులు, కె.తేజగణేష్‌కుమా ర్-జాహ్నవి దంపతులు పాల్గొన్నారు.

జాతీయ బృందం క్వాలిటీ ఆఫీసర్ రవికుమార్ పర్యటన

విశాలాంధ్ర-పోలాకి: నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ జాతీయ బృందం క్వాలిటీ ఆఫీసర్ శ్రీ రవికుమార్‌గా తలవలస ఆయు ష్మాన్ ఆరోగ్యం మందిమును సోమవారం సందర్శించారు. ఇందులో భాగంగా సేవల పర్యవేక్షణలో ఏడు రకాల వివిధ సేవల గురించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం మరియు ఆశ కార్యకర్త సేవల గురించి ఆరా తీసి సంతృప్తిని వ్యక్తం చేశారు. గర్భిణీ సేవలు శిశు సేవలు వ్యాధి నిరోధక టీకాల సేవలు వంటి వివిధ సేవల మీద ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. అనంతరం పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనితీరును పరిశీలించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ విస్తరణాధికారి డాక్టర్ నల్లి రవికుమార్ పర్యవేక్షణ అధికారి శ్రీమతి లక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ మంజూరు చేయించిన ఎన్ఈఆర్

విశాలాంధ్ర-లావేరు: ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వం రావు నమస్తే ఎచ్చెర్ల కార్యక్రమం లావేరు మండలం గుమడాం పంచాయతీ లో నిర్వహించారు. స్థానిక గుమడాం గ్రామానికి చెందిన ఆరిళ్ల చిరంజీవి(7) మానసిక వికలాంగునిగా బాధపడుతూ సధరం సర్టిఫికెట్ కోసం నమస్తే ఎచ్చెర్ల కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎన్ఈఆర్ వినతపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఎన్ఈఆర్, ఎచ్చెర్ల టీడీపి సీనియర్ నాయకులు, లావేరు మండల టీడీపి అధ్యక్షులు ముప్పిడి సురేష్ ఆదేశాలు మేరకు, గుమడాం పంచాయతీ కూట మి సీనియర్ నాయకులు మజ్జి రామమూర్తి గడిచిన కొన్ని నెల లుగా అనునిత్యం సర్టిఫికెట్ కొరకు కృషి చేయడం వలన, చివరకు ఆరిళ్ల చిరంజీవికి ఆసుపత్రి వారు సధరం సర్టిఫికెట్ మంజూరు చేశారు. ఎన్నో ఏళ్లుగా మంజూరు కానీ సధరం సర్టిఫికెట్ స్థానిక ఎమ్మెల్యే ఎన్ఈఆర్ సహకారం తో స్థానిక కూటమి నాయకులు కృషితో ఈ రోజు మంజూరు అయ్యింది. ఎచ్చెర్ల టీడీపి సీనియర్ నాయకులు, లావేరు మండల టీడీపి అధ్యక్షులు ముప్పిడి సురేష్, గుమడాం కూటమి సీనియర్ నాయకులు మజ్జి రామమూర్తి, చేతుల మీద గా ఆరిళ్ల చిరంజీవి కుటుంబ సభ్యులకు సధరం సర్టిఫికెట్ అందజేయడం జరిగింది.

ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్/క్రైం: ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరి ష్కారం (పబ్లిక్ గ్రీవెన్స్) కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి స్థాయిలో విచారణ జరిపి పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వ ర రెడ్డి ఆదే శించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ 'ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం (పి జి ఆర్‌స్)ని ర్వహించారు. ఈక్రమంలో ముందుగా వృద్ధులు, దివ్యాంగు లు వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో వలు ప్రాంతాలు నుండి వచ్చిన 63 మంది పిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ ముఖముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటి పైచట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు.ఆయా ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికా రులతో ఫోన్లు మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితలకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపం లో జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో భూ వివాదాలు, కుటుంబ స మస్యలు, మోసాపూరీతమైనవి, ఆస్తి తగాదలు,కొట్లాట, ఇతరత్రా సమస్యలపై 63ప్రజా పిర్యాదులు స్వీకరించారు.

అర్జీల పరిష్కారంలో అలసత్వం తగదు

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన వినతుల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి అసలు పనికి రాదని హెచ్చరించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటే శ్వర రావు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ శ్రీధర్ రాజా, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్‌లతో కలిసి ప్రజల వినతులను స్వీకరించారు. తరువాత సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం చేయాలని సూచించారు. ఇక శుభ్రత వరంగా మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పరిశీలనలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్థాయిలో మూడు ప్రదేశాలను ఎంపిక చేసి అక్టోబర్ 2న స్వచ్ఛ అవార్డ్స్ (మొదటి, ద్వితీయ, తృతీయ) అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విత్తన బంతుల తయారీలో సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థుల రికార్డ్

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: నగరంలో గల సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు అద్భుతం చేశారు. ఒక గంటలో 1.92 లక్షల విత్తన బంతులు తయారుచేసి వరల్డ్ రికార్డ్ యూనియన్ ధృవీకరణ పొందారు.. 'పచ్చని చెట్లు- ప్రగతి మెట్లు, విసరే విత్తనం ఎదిగే వనం' అనే నినాదంతో శ్రీకాకుళం సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు విశేష రికార్డు సృష్టించారు. సెయింట్ జోసెఫ్ అన్నెసీ సంస్థ 375వ వార్షికోత్సవం సందర్భంగా ఒక్కొక్కరు సగటున 137.63 విత్తన బంతులు తయారు చేయడం విశేషం. ఈ కార్యక్రమాన్ని వరల్డ్ రికార్డ్ యూనియన్ ప్రతినిధులు ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించి, రికార్డును ధృవీకరించారు. అనంతరం ప్రొవిన్సియల్ సిస్టర్ రోజ్ కు అవార్డు సర్టిఫికెట్లు మిస్ షరీఫా మరియు మిస్టర్ హనీఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ రాజేశ్వరి, కరస్పాండెంట్ సిస్టర్ జోసెఫిన్ మేరీ, సిస్టర్ స్వర్ణ జేవియర్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రోటరీ నగర్ లో విద్యుత్ స్తంభాలు వేయాలి

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి రోటరీ నగర్‌లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని వీధి ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో మొత్తం 11 దరఖాస్తులు రాగా అందులో కరెంటు స్తంభం కొరకు 1, జనన, మరణ ధ్రువపత్రాల కొరకు 8, ఆస్తి పన్ను పేరు మార్పు కొరకు 2 మొత్తం 11 దరఖాస్తులు వచ్చినట్లు కమిష నర్ నడిపేన రామారావు తెలిపారు.

ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్

- 16 నెలలుగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్
- బోధన రుసుములు చెల్లించాలని కళా సంఘం డిమాండ్

విశాలాంధ్ర-టెక్కలి: ప్రైవేట్ డిగ్రీ కళాశాలకు బోధన రుసుములు ఫీజు రియంబర్స్మెంట్ సుమారుగా 16 నెలల నుండి చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు బంద్ ప్రకటించారు. మండలంలోని స్థానిక విశ్వ జ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పినకాన జోగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిన బోధన రుసములు 16 నెలలుగా చెల్లించడం లేదన్నారు. ఈ మేరకు ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సంఘం ఆదేశాలు మేరకు సోమవారం కళాశాలకు బందు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. 16 నెలలుగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నందువలన బోధన సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కళాశాలలో మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవడం కోసం అప్పులు చేసి కళాశాలలు కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బోధన సిబ్బందితో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. బోధన రుసములు చెల్లించడంలో ప్రభుత్వం జోష్యం చేయకుండా చర్యలు చేపట్టాలని, వెంటనే ఫీస్ రివెంబ్రేస్మెంట్ ప్రైవేట్ కళాశాలలకు చెల్లించాలని డిమాండ్ చేశారు.

మజ్జి తులసిదాస్ ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-మందస: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడి అహర్నిశలు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేసిన దివంగత నేత మాజీ పీసీసీ అధ్యక్షులు మజ్జి తులసీదాస్ ఆశయ సాధన కోసం నేటితరం పాటుపడాలని ఆయన బాటలో పయనించాలని పలాస సోంపేట బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నాయకులు కోరారు. ఆదివారం మందసలో మజ్జి తులసీదాస్ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దివంగత ప్రధాని పీవీ నరసింహారావు శిష్యుడిగా పేరుందిన తులసీదాస్ వెను కబడిన మందస ప్రాంతం నుండి రాజ్యసభ సభ్యునిగా, పిసిసి అధ్యక్షుడిగా ఎది గారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ల హేమారావ్ చౌదరి కొర్ల నాగేశ్వరరావు ఉప్పాడ రాజారావు పైడి పట్టాభి రామారావు కొర్ల విశ్వనాథం బొంగి రమణ సాలిన మాధవరావు కె లక్ష్మణరావు బైరాగి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.